# హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక

## ఆరవ పాఠము

# దేవునికి చేరువగుట

**పాఠ్యోద్దేశము :** మెల్కీసెదెకు యాజకత్వము యొక్క క్రమము చొప్పునగల యేసుక్రీస్తు యాజకత్వ మును గ్రంథకర్త హెబ్రీ క్రైస్తవులకు తెలియజేస్తూ వారిలో ధైర్యమును నింపుటకు చేయు ప్రయత్నమును రచయిత యొక్క రచన శైలిని అనుసరించి మనము తెలిసికొనుట.

## ఉపోద్ఘాతము

గత పాఠముల ద్వారా యీ పత్రికను పొందిన వారి మధ్య ఏమి జరుగుచున్నదో, దానికి సంబంధించి ఒక సాధారణ చిత్రమును (భావనను) ఏర్పరచుకొంటిమి. ఈ గ్రంథము ఎందుకు వ్రాయబడినదో మనకు తెలుసు. హెబ్రీ. 13:22 చూడుము. దేవుని యొద్దకు చేరువగుట సంఘమునకు అవసరమైయున్నది. హెబ్రీ పత్రికకు సంబంధించి 'అప్పుడు-అక్కడ' జరిగిన వాటిని విశ్లేషిస్తు, ఈ పాఠములో మన ఎక్స్‌జీసస్‌ను కొనసాగిద్దాము. మహిమాన్వితమైన యేసుక్రీస్తు యొక్క యాజకత్వమును సంఘమునకు తెలియపరచి, వారిలో ధైర్యమును కూడగట్టుటకు గ్రంథకర్త చేయు ప్రయత్నమును, అతని రచన శైలి లేక భావపరంపరను అనుసరిస్తు పరిశీలించుదము. వారు జీవిస్తున్న ఆత్మీయ స్థాయిని అర్థం చేసికొని, దేవుని చేరువగుటకు గ్రంథకర్త యేసు యొక్క యాజకత్వమును వారికి బోధించిన తీరును మనము నేర్చుకొందము. మెల్కీసెదెకు క్రమము చొప్పున అది ఏర్పడినదని రచయిత మరల వారికి నొక్కి చెప్పుచున్నాడు. వారు తమ విశ్వాసమును ఉజ్జీవింప చేసికొనుటకు, ఇది వారికి ఒక అవకాశమిచ్చెను. దేవుని వాక్యము వినుట వలన విశ్వాసము కలుగును.

పతనమైన మానవుడు దేవుని చేరువగుటకు క్రియాశీలకమైన యాజకత్వము అవసరమై యున్నది. యేసు యొక్క యాజకత్వము ద్వారా మాత్రమే క్రైస్తవులు దేవుని సన్నిధిలో ప్రవేశించగలరు. ఆయన యాజకత్వము గూర్చి మనము ఎంత స్పష్టముగా అర్థము చేసికొనగలమో, ఆయనయందు అంత దృఢమైన విశ్వాసము కలిగి ఉండ గలము. దృఢమైన విశ్వాసమునుబట్టి దేవునికి మరింత దగ్గరగా చేరువగుటకు ఎక్కువ ధైర్యము కలిగియుందము (10:19) దేవునికి ఎంత చేరువైతే, మహిమ పొందెదమను మన సహజ కోరికను అంత ఎక్కువుగా తృప్తిపరచుకొను అవకాశము కలిగియుందము. ఏకకాలములో, దేవుని బిడ్డలుగా క్రైస్తవులు పొందు మహిమ, దేవుని మహిమ పరచవలెనను మన కోరికను తృప్తిపరచును. 'అనేక మంది కుమారులను మహిమకు తెచ్చుట' అనునదే ప్రస్తుతము మరియు నిత్యత్వములో ఈ పత్రిక యొక్క గురియై యున్నది (2:10).

దేవునితోగల సహవాసమును బట్టి ఆనందము మరియు మేలులు పొందునట్లు, క్రైస్తవులు ఆయన సన్నిధిలో సౌఖ్యముగా మెలగగలగాలి. మనము దేవుని సన్నిధికి ధైర్యముగా, ప్రశాంతముగా చేరగలుగునట్లు హెబ్రీ రచయిత క్రీస్తు యాజకత్వమును మనకు అందించెను. యాజకత్వములోని భాగములను దయచేసి గమనించుము.

1. ప్రధాన యాజకుడు 2. నిబంధన 3. పాపమునకు బలి.

మొదటి భాగము: మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడుగా ఉండుటకు దేవుడు యేసును పిలిచెను (5:5-6). యేసు శరీరధారియైయున్న దినములలో కనికరమును మరియు నమ్మకముగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములను నేర్చుకొనెనని హెబ్రీ. 2:14-18ను చదివి అర్థం చేసికొనగలము. ఆయన అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమైన సంఘమునకు సేవచేయుచున్నాడు (హెబ్రీ. 2:16, గలతీ. 3:26-29). దేవుని నిత్యరాజ్యములో మనము ఆయన బిడ్డలుగా నుండునట్లు, యేసు యొక్క యాజకత్వమును దేవుని కృపగా, గ్రంథకర్త వెల్లడిచేసెను. (2:10,11; 11:16; 12:5-10).

రెండవ భాగము: యేసుయొక్క యాజకత్వము ద్వారా దేవుడు క్రొత్తనిబంధనను అనుగ్రహించెను. నిబంధనలోగల చట్టములన్నియు (షరతులు), నిబంధనను అను గ్రహించిన వారి లక్ష్యమును సాధించును (8:7-13). "మలినమైన (కాగితపు) పుట" మీద నిత్యజీవనియమములు ముద్రించబడవు. క్రైస్తవుల హృదయములు, మనస్సు లపై వ్రాయబడు జీవనియమములతో పాటు ఆయన మన పాపములకు క్షమాపణ కూడ అనుగ్రహించెను. దయచేసి దానిని గమనించుము.

మూడవ భాగము: దేవుని యొద్ద నుండి క్షమాపణ పొందాలంటే, పాపములకు బలి అర్పింప బడవలెను. తన యాజకత్వపు కార్యక్రమమును ఆరంభించుటకు మునుపు, యేసు మన పాపములకు బలియై పరలోకములో తండ్రి కుడిపార్శ్వమునగల తన చోటికి చేరుకోవలసి యుండెను. 'పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను' అని గ్రంథకర్త తన ప్రారంభమాటలలో చెప్పెను (హెబ్రీ 1:3).

వేదాంతపరమైన దృక్పథమును బట్టి మాటలాడితే, లేవియాజకత్వమునకు ప్రతిగా, మెల్కీసెదెకు క్రమములో వచ్చిన యేసు యాజకత్వము యొక్క విశిష్టతను ప్రధాన అంశముగా చేసి, హెబ్రీ పత్రికంతటిలో వ్రాయబడినట్లు చూడగలము. అయిన ప్పటికిని, ఆయన యాజకత్వము గూర్చి ఎక్స్‌జిటికల్ మరియు హెర్మన్యూటికల్ (అప్పుడు అక్కడ మరియు ఇప్పుడు ఇక్కడ) పద్ధతిలో సందర్భమును బట్టి పాఠకులను హెచ్చరించి నట్లు తెలుపబడెను. హెబ్రీ క్రీస్తు సంఘములలోగల ఒక నిర్దిష్టమైన ఆత్మీయ సమస్యలకు సంబంధించి ఎక్స్‌జిటికల్‌గా ఈ హెచ్చరిక చేయబడినది.

'ఇంకొక విధముగా చెప్పాలంటే, హెబ్రీ పత్రికలోగల ఆత్మీయ సమస్యను పరిష్కరించుటకు పరిశుద్ధాత్మ, క్రైస్తవ వేదాంతం, నీతిసూత్రము మరియు అభ్యాసమును మనకుబయలు పరచుచున్నాడు.' హెబ్రీ క్రైస్తవుల సమస్యను తేటగా మనము చూడగలిగితే, రచయిత తెలిపిన క్రైస్తవ వేదాంతం నీతి సూత్రము మరియు అభ్యాసమును మనము సరిగా గ్రహించగలము. వాటినే మనము ఇప్పుడు, ఇక్కడకు తీసికొస్తున్నాము.

## పాఠము

ఒక పత్రికను అర్థము చేసికొనుటకు, గ్రహీతలు ఎరిగిన వాటిని మనము కూడా ఎరిగి యుండవలెనను బైబిలు వ్యాఖ్యాన సూత్రమును మొదటి పాఠములో గమనించితిమి. హెబ్రీయులను గూర్చి మనము అర్థము చేసుకోవాలంటే, మొదట మనము అబ్రాహామును గూర్చి మరియు క్రైస్తవుల కొరకైన వాగ్దానములను దేవుడు ఏలాగు అతనితో చేసెనో, దానిని గూర్చి మనము తెలుసుకొనవలసిన అవసరమున్నది. దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినపుడు తన తోడని ప్రమాణము చేసెను (6:13). క్రైస్తవులు దేవుని వారసులు గనుక ఆయన వారిని గూర్చి ఆలోచన కలిగి, 'ప్రమాణము చేసి తాను చేసిన వాగ్దానములను ఆయన స్థిరపరచెను' (6:17). వాస్తవానికి హెబ్రీ పత్రికను చదివి గ్రహించుటకు, పాతనిబంధనలో దేవుని పనిని గూర్చి సరియైన అవగాహనను కలిగి యుండవలసిన అవసరము మనకున్నది. పరిశుద్ధాత్మను గూర్చి కీర్తనలు, యెషయా మరియు యిర్మీయా గ్రంథముల నుండి గ్రంథకర్త విపులముగా ఉదహరించెను.

మెల్కీసెదెకును గూర్చి గ్రహీతలు మరింత జ్ఞానము కలిగి ఉంటారని గ్రంథకర్త భావించెను (5:11) ఆ జ్ఞానము తన పాఠమునకు కీలకమైనది గనుక అతను మెల్కీసెదెకును గూర్చి మరియు ఆయన పనిని గూర్చి వారికి విశదీకరించెను. అబ్రాహాము భూమి మీద విశ్వాసిగా నడిచినపుడు, మెల్కీసెదెకు షాలేమురాజుగాను మరియు మహోన్నతుడైన దేవుని యాజకుడుగా యుండెను (ఆది. 14:18-20, హెబ్రీ. 7:1-3).

హెబ్రీ పదకొండవ అధ్యాయములో, విశ్వాసముతో నడిచిన వారందరిలో, గ్రంథ కర్త అబ్రాహామునకు ఎక్కువ భాగము కేటాయించెను (11:8-19). క్రీస్తుసంఘములో హెబ్రీ క్రైస్తవులు దేవుని బిడ్డలుగా మారక ముందు అనగా, లేవీ యాజకత్వము క్రింద దేవుడు వారికి చేసిన ఏర్పాటు నుండి వారు బయటకు పిలువబడి మరణించక మునుపు, పాతనిబంధన లేఖనములను తమ సంస్కృతిలో ముఖ్యమైనవిగా వారు కలిగియుండిరి. అపో. కార్య. 2:14-41 మరియు రోమా 7:1-6లను చూడుము. వారు అబ్రాహాము, అహరోను మరియు లేవి యాజకత్వమును గూర్చి వినుటకు అలవాటు పడినవారు గనుక, 5వ అధ్యాయము నుండి 12వ అధ్యాయము వరకు గ్రంథకర్త, తన మూడు మెట్ల శైలిని ఉపయోగించెను. గ్రంథకర్త శైలి మరియు అతని ఆలోచన సరళిని అనుసరించుటయే బైబిలును వ్యాఖ్యానించుటకు ఇంకొక సూత్రము అను విషయమును బైబిలు విద్యార్థి గ్రహించి, దానిని ఎల్లప్పుడు అనుసరించవలసిన అవసరమున్నది. క్రైస్తవులందరు శిష్యులుగానుందురు (నేర్చుకొనువారు మరియు వెంబడించువారు) గనుక మనము సరియైన సూత్రమును అనుసరించడము అవసరము.

గత పాఠములో రచయిత యొక్క ఆలోచన సరళిని నాలుగవ అధ్యాయములో అనుసరిస్తూ, 'కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండునట్లు ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్తపడుదము' (4:11)యని రచయిత చేసిన హెచ్చరికను వింటిమి. దేవుడు పరలోకములో తన ప్రజల కొరకు భద్రపరచిన విశ్రాంతిని పొందుటకు యేసు యొక్క యాజకత్వమే ఏకైక మార్గమని గ్రంథకర్త చెప్పెను (4:14-16).

5:1-6 వరకు గ్రంథకర్త యొక్క శైలిని అనుసరించినపుడు, దయచేసి గమనిం చుము.

మొదటి మెట్టు: తమ పూర్వ సంస్కృతి నుండి గ్రహీతలు ఏమి ఎరిగియున్నారు? 'దేవుని ప్రధాన యాజకుడు దేవుని చేత పిలువబడవలెను' అను విషయము వారెరు గుదురు (5:4).

రెండవ మెట్టు: యేసు దేవుని చేత పిలువబడెను, గాని అహరోను పిలువబడినట్టు కాదు. కీర్తనలను ఉదహరిస్తూ, దేవుని కుమారుడని యేసును ప్రశంసిస్తు, మెల్కీసెదెకు క్రమము చొప్పన యేసు పిలువబడెనని రచయిత చెప్పెను(5:5,6).

మూడవ మెట్టు: తన హెచ్చరికను 5:11లో ప్రారంభించి 6:12 వరకు కొన సాగించెను. ఈ హెచ్చరిక ప్రత్యేకముగా చెప్పబడెను. సంఘము యొక్క నేర్చుకొను స్థాయి ప్రాథమిక స్థితికి దిగజారిపోయెను. దయచేసి రెండవ పాఠమును పునఃశ్చరణ చేయుము. గ్రహీతలు ఆత్మీయముగా ఏ స్థితిలో ఉన్నారో గ్రహించుటకు, హెబ్రీ పత్రికను పఠించు విద్యార్థి, ఈ దృక్పథముతో ఆ పత్రికను చదువవలెను.

7:1 - 10:18. రచయిత, యేసుక్రీస్తు యొక్క యాజకత్వమును ఒక పద్ధతి ప్రకారము వర్ణించెను. పదియవ అధ్యాయము పందొమ్మిదవ వచనము నుండి మిగిలిన అధ్యాయమంతయు అతడు స్పష్టముగా హెచ్చరికలను పేర్కొనెను. ఏడవ అధ్యా యమునకు ముందే గ్రంథకర్త, యేసును గూర్చి మరియు ఆయన యాజకత్వమును గూర్చి మూడు గొప్ప ప్రకటనలు చేసెను.

2:14-18. శరీరధారిగా యేసు పొందిన శిక్షణ, అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమునకు కనికరము మరియు నమ్మకముగల ప్రధానయాజకుడుగా అను గ్రహింపబడునట్లు చేసెను. మరణ దాస్యము నుండి మనము విడుదల పొందుటయే యేసు యొక్క మరణము వలన కలిగిన ఫలితము. అందువలన, అపవాది యొక్క అధికారము నుండి స్వాతంత్ర్యము కలిగెను.

4:14-16. పునరుత్థానుడైన క్రీస్తు, క్రైస్తవుల కొరకు ఇప్పుడు ప్రధాన యాజకుడుగా పనిచేయుచున్నాడు. మనుష్యులుగా మన పరిస్థితిని, పోరాటములను మరియు లక్ష్యములను

గూర్చి మనము ఆయనతో మాట్లాడవచ్చును. 24గంటలు, 7రోజులు అను కాలమాన ప్రకారము మన మొర వినుటకు ఆయన సుముఖముగా ఉన్నాడు.

5:1-10. శరీరధారియైన దేవుని కుమారుడు, ఆదామునందు తాను జీవించిన సమయములో, దేవుని యాజకత్వపు శిక్షణకు భక్తితో లోబడినందున, దేవుడు ఆయనను మెల్కీసెదెకు క్రమములో ప్రధాన యాజకుడిగా నియమించెను.

గ్రంథకర్త తన మూడు మెట్ల పద్ధతిగల అసలైన శైలిని ఏడవ అధ్యాయమంతటిలో ఉపయోగించెను. గత రెండు పాఠములలో తెలిపినట్లుగా గ్రంథకర్త శైలి పునర్విమర్శ క్రిందివ్వబడినది.

మొదటి మెట్టు. (వారికి తెలిసిన విషయము) గ్రహీతలు బాగా ఎరిగియున్న వారి మునుపటి యాజకత్వమునకు సంబంధించిన అంశములను మరియు హెబ్రీ సంస్కృతికి సంబంధించిన అంశములను గ్రంథకర్త ఎన్నుకొనెను.

రెండవ మెట్టు. (వారు మరచిన విషయము) వెలిగింపబడినప్పుడు వారు ఎలాగుండేవారో దానిని రచయిత వారికి జ్ఞాపకమునకు తెచ్చెను. దేవుని కుమారులుగా వారు ఎదుగుటకు, యేసు యొక్క యాజకత్వము మెరుగైనది మరియు శ్రేష్ఠమైనదని రచయిత చెప్పెను.

మూడవ మెట్టు. (హెచ్చరిక) ఈ క్రింది పాఠ్యభాగములో రచయిత తన శైలిలో కొంత తేడాను కనపరచెను. మొదటి రెండు మెట్ల విషయములో రచయిత యేసు యొక్క యాజకత్వమునకు సంబంధించిన ప్రతి విషయమును తన సహజ శైలిలో వివరించెను. అయిన ప్పటికిని, యాజకత్వములో పని చేయు మూడు విషయములను రూఢి పరచు వరకు, తన మూడవ మెట్టైన హెచ్చరికను అతడు వినియోగించలేదు.

**7:1-10:18 రచయిత యొక్క ఆలోచన సరళిని అనుసరించుట.**

మొదటి మెట్టు: లేవి యాజకత్వమును వారెరుగుదురు (ప్రధాన యాజకుడు, నిబంధన ధర్మశాస్త్రము మరియు బలులు కూడ 7:11-16, 23, 24; 8:3-9; 9:17, 19-22; 10:11. యేసు క్రీస్తు ఎంతటి ఘనుడో అని వివరించు తన రెండవ మెట్టుకు సంబంధించిన విషయమునకు మద్దతిచ్చుటకు గ్రంథకర్త ఈ అంశమునే ఎన్నుకొనెను.

రెండవ మెట్టు: గ్రహీతలు వినుటకు మందులు కాకపోయిన యెడల గ్రంథకర్త, మెల్కీసెదెకు క్రమము చొప్పున యేసు యొక్క యాజకత్వము ఏర్పడినదని చెప్పి యుండేవాడు. లేవి యాజకత్వము కంటే యేసు యాజకత్వము ఎంత శ్రేష్ఠమైనదో వారికి జ్ఞాపకమునకు తెచ్చుటకు ఈ ఒక్క వాస్తవమే వారికి సరిపోయేది. యేసు యాజకత్వము యొక్క ఆత్మీయ స్వభావమును గూర్చి తెలుసుకొనిన వ్యక్తి, అదే సమయములో ఆ యాజకత్వము మెల్కీసెదెకు యాజకత్వము క్రమములో నియమింప బడినదని గ్రహించినవాడైతే, మెల్కీసెదెకు యాజకత్వము పనిచేయు విధానమును గూర్చి కూడ అతడు సహజముగా తెలిసికొనెడివాడు. గ్రహీతలు, యేసు యొక్క యాజకత్వము విషయములో మందులైనందున, దాని శ్రేష్ఠమైన విషయములను వారికి జ్ఞాపకము చేయడము అవసరము అని గ్రంథకర్త భావించెను. దానినే అతడు మన పాఠ్యగ్రంథములో వ్రాసి చూపెను.

యాజకత్వములోగల ఆ మూడు విషయములను గూర్చి తప్ప, యేసు యాజకత్వమును లేవి యాజకత్వముతో పోల్చతగదు. ఏడవ అధ్యాయము నుండిపదవ అధ్యాయము వరకు రచయిత పాతనిబంధనలోగల ప్రతి భాగములో నున్న బలహీనత లను పరిపూర్ణతగల క్రొత్తనిబంధనతో సరిపోల్చి చెప్పెను. లేవి యాజకత్వమునకు భిన్నమైన, మెల్కీసెదెకు క్రమములో ఏర్పడిన యేసు యొక్క యాజకత్వము, ఎంత శ్రేష్ఠమైనదో గ్రంథకర్త తన సహజ శైలిలో వివరించెను. 7:11-22ను చదువుము.

మొదటి మెట్టు: యెరూషలేములోగల ప్రత్యక్షపు గుడారము మరియు దేవాలయమును గూర్చి వారెరుగుదురు (8:3-6; 9:1-7)

రెండవ మెట్టు: యేసు 'పరిశుద్ధాలయమునకు, అనగా మనుష్యుడుకాక ప్రభువే స్థాపించిన నిజమైన గుడారమునకు పరిచారకుడైయుండి, పరలోకమందు మహా మహుని సింహాసనమునకు కుడిపార్శ్వమున ఆసీనుడాయెను' 8:1, 2.

మొదటి మెట్టు: ఐగుప్తు దేశమునుండి భౌతిక ఇశ్రాయేలును దేవుడు వెలుపలికి రప్పించినపుడు ఆయన వారితో చేసిన నిబంధనను గ్రహీతలు ఎరుగుదురు (8:6-9; 10:16,17).

రెండవ మెట్టు: అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమునకు దేవుడు క్రొత్త నిబంధనను అనుగ్రహిచెను. విశ్వాసముతో దానిని అంగీకరించిన యెడల, దైవ మానవ సంబంధము మెరుగుపడును. ఆయన క్రైస్తవులకు దేవుడు మరియు వారు దేవుని ప్రజలగుదురు (8:10; 2:11-13). క్రైస్తవుల హృదయములో మనస్సులో దేవుని జీవ నియమము పెట్టుటయే దీని లక్ష్యము (8:10). క్రొత్తనిబంధనలో అనుగ్రహించినట్టు 'పాపక్షమాపణ' అను మార్గము (clause) ఇంతకు మునుపు దేవుడు ఎన్నడు మానవాళికి అనుగ్రహించలేదు(8:12). మన పాపములను ఆయన ఎన్నడు జ్ఞాపకము చేసికొనడు. శిష్యులతో కలసి తన ఆఖరి పస్కా భోజనము చేస్తున్నప్పుడు 'ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తమని' యేసు చెప్పెను (మత్తయి 26:28).

మొదటి మెట్టు: ఈ పత్రిక పొందిన గ్రహీతలకు ప్రత్యక్షపు గుడారము, దేవాలయ ములో యాజకులు చేయు ఆరాధన మరియు పాపపరిహారార్థబలిని గూర్చి తెలుసును. తమ పాపముల కొరకు యెద్దుల, దూడల మరియు మేకల రక్తము అర్పింపబడుచున్న దని కూడ వారికి తెలుసు (9:13; 10:3). సంవత్సరమునకు ఒక్కసారి రక్తము చేతబట్టు కొని ప్రధానయాజకుడు మాత్రమే

ఏలాగు అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించునో వారికి తెలుసు (9:6-8; 13:11). లేవీ. 16:1-25ను చూడుము. ప్రతి యాజకత్వమునకు పాపపరిహారము నిమిత్తము బలి అవసరము.

రెండవ మెట్టు: 'అయితే క్రీస్తు రాబోవుచున్న మేలుల విషయమై ప్రధాన యాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు పరిపూర్ణమైనదియునైన గుడారము ద్వారా మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను (9:11,12).

“నేను వారి దోషముల విషయమై దయ కలిగి **వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసుకొనను**”యని నిబంధనను అనుగ్రహిస్తూ మొదటిసారి దేవుడు ప్రకటించెను (8:12).

కొంచెముసేపు మనము ఎక్స్‌జీసస్ అభ్యాసమునుండి తొలగిపోయి సిలువపై యేసుబలి యొక్క శక్తిని గుర్తుచేసికొందము. ఒక వ్యక్తి మారుమనస్సుతో ఈ నిబంధనను అంగీకరించి నీళ్ళ బాప్తిస్మములో యేసుతో పాటు మరణిస్తే, అతడు లేక ఆమె నిర్మలమైన మనస్సాక్షి గలవారు అగుదురు (9:9,13,14). మారుమనస్సు పొందిన విశ్వాసి యొక్క పాపమును క్షమించుటకు దేవుడు ఇష్టపడును. దేవుడు తన మనస్సులో నుండి ఎవరి పాపములను తుడిచి వేసెనని ఏ వ్యక్తి అయితే విశ్వాసముంచునో,అతడు లేక ఆమె మనస్సాక్షి నిర్మలమగును. మారుమనస్సు పొందిన పాపి యొక్క మనస్సాక్షి చేయు దోషారోపణను యేసు యొక్క రక్తము మాత్రమే తొలగించును. ఇది మొదట బాప్తిస్మమను ప్రక్రియ ద్వారా క్రొత్త జన్మతో ప్రారంభమై విశ్వాసమునుబట్టి నీతిమం తులుగా తీర్చబడు కార్య క్రమము ద్వారా కొనసాగును. హెబ్రీ. 10:13; రోమా 4:25-5:1; 1 యోహాను1:7ను చూడుము. క్రైస్తవులలో అందరు శీలములో లోపములు కలిగి యున్నారు. ఇవి పాపకరములైనవి. ఏది ఏమైనాను, విశ్వాసము వలన నీతిమంతులుగా తీర్చబడుట వలన, మనము క్రీస్తునందు దేవునితో సమాధానకరమైన సంబంధమును అనుభవించుచున్నాము (రోమా 5:1).

తనను తాను పరీక్షించుకొన్న తరువాత నిర్మలమైన మనస్సాక్షి కలిగియుండుటయే క్రైస్తవుని జీవితములో గల మహదానందమైన ఘడియ (2 కొరింధీ. 13:5). ఈ “మారు మనస్సు పొందిన దోషారోపణలేని స్థితి”లో మనతో మనము మరియు దేవునితో మన పాపములను ఒప్పుకొని, తప్పును సరిదిద్దుకొని మెరుగుపడుదుము. మనము చేసుకొను స్వపరీక్షలో దేవుని వాక్యమును 'కొలబద్ధగా' ఉపయోగించుటలో జాగ్రత పడుదము. 2 కొరింథీ. 4:2-5ను చూడుము.

వాస్తవానికి మనము ఏమి ఆలోచిస్తున్నామో, దేనిని అనుభవిస్తున్నామో మరియు ఏ ఏ పనులు చేస్తున్నామో వాటిలో, ఏది మంచిదో ఏది చెడ్డదోయని మన మనస్సాక్షి ఇచ్చు తీర్పుయే క్రైస్తవ పోరాటము. ఈ పోరాటములో ఎక్కువ భాగము మనము అనుకొంటున్నట్టుగా బయట జరుగదు, మన ఆంతర్యములోనే జరుగును. అనగా అచేతన, చేతనావస్థలో జరుగును. మనుష్యులమైన మనము సాధారణముగా కారణము ఎరుగకయే అనేక కార్యములు ఎరిగిన స్థితిలో చేయుచున్నామని అను కుందుము. యేసు ఈ ఉద్దేశ్యముపై పేతురు కొరకు పనిచేయు చున్నట్లు మత్తయి 15:10-20 లో చూడగలము. మనము తరచుగా అనుకొంటున్నట్లు సాధారణముగా మన పోరాటాలు బయటలేవు. మన లోపములను సరిదిద్దుకొనుటకు మనము కృషి చేస్తుంటే, దేవుడు మనలను నీతిమంతులుగా లెక్కించును, అయినప్పటికిని, దోషా రోపణ లేని స్థితి. మంచి ప్రజలుగా ఉండాలని ప్రయాసపడు “ప్రపంచ ప్రజలు” వారి అంతరంగముతో పోరాటములు కలిగి ఉందురు. ఏది ఏలాగున్న చివరికి నేరారోపణ కలిగిన పరిసరాలలోనే నుందురు రోమా 5:20, 21 చూడండి.

మూడవ మెట్టు: హెచ్చరిక. 10:19-39ను చూడుము. పందొమ్మిదవ వచనములో యేసు యాజకత్వము ద్వారా దేవుని సన్నిధికి ధైర్యముగా చేరమని చేసిన శక్తివంతమైన హెచ్చరికకు ముందు గ్రంథకర్త, మొదటి రెండు మెట్లలోగల భాగములను ఎలాగు అతను నాలుగు సార్లు (మీరు ఎక్కువ వాటిని కనుగొనవచ్చును) వినియోగించెనో గమనించమని మనవి.

ఈ పత్రిక పొందిన హెబ్రీ క్రైస్తవులు, తమ ప్రారంభదినములలో యేసు యాజకత్వమును గూర్చి మరియు కుమారత్వపు కార్యక్రమమును గూర్చి సంపూర్ణ గ్రహింపుగల వారని మనము గమనించవలయును (10:32). వారు గ్రహించని వాటిని గూర్చి గాని, తమ పూర్వపు దినములలో వారు విశ్వసించని వాటిని గూర్చి గాని రచయిత వారితో చెప్పుటలేదు. వారువెలిగింపబడిన మీదట, వారు ఇష్టపడి జీవించిన త్యాగపూరితమైన జీవితమును గూర్చి రచయిత చెప్పుట వలన మనము దానిని ఎరుగుదుము. హెబ్రీ 10:32-34ను చూడుము. దయచేసి మూడవ పాఠమును పునఃశ్చరణ చేయుము.

అయితే, గ్రంథకర్త ఈ పత్రికలో మూడు మెట్ల పద్ధతి (శైలి)ని ఎందుకు వినియోగించెను? 'మీరు విడిచిపెట్టికొట్టుకుపోతున్నారు'యని సూటిగా ఎందుకు చెప్పలేదు? ప్రతి ఆదివారము క్రైస్తవులు వింటున్న ఆదివారపు ఉదయము ప్రసంగము లాగ, మీరు వెనుకబడిపోతున్నారు మరియు మీ ఆత్మల రక్షణను పోగొట్టుకొంటు న్నారని ఎందుకు చెప్పలేదు? ఎందుకు- వారు తమ సమస్యను తామే చూసుకోవలసిన అవసరం ఉన్నది. వారు తమ అంతరంగములో నుండి బయటకు యేసుయందు విశ్వాసమును పెంచుకోవలసిన అవసరం వారికున్నది. ఒకప్పుడు వారు ఎలాగు ఉండిరో, ఇప్పుడు ఎలాగు ఉన్నారో వారు తమంతట తామే సరిపోల్చి చూసుకోవలసిన అవసరం వారికున్నది. ప్రతి సభ్యుడు తమకుగల ఆలోచన శక్తిని వినియోగించుకొని, అంత రంగములో మారుమనస్సు పొంది బాహ్యమునకు నీతి క్రియలు చేయవలెను.